క్లుప్తంగా

11న లోక్ అదాలత్

మడకశిరరూరల్: స్థానిక కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పాసువల సయ్యద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు రాజీకి ఆవకాశం ఉన్న పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

ఘనంగా కలశ ప్రతిష్టాపన

చిలమత్తూరు: మండల పరిధలోని చేనేపల్లిలో నాగసుబ్రహ్మణ్యస్వామి ఆలయ గోపురంపై శుక్రవారం కలశ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు, గ్రామస్తులతో కలిసి ఉత్సవ మూర్తితో పాటు కలశాన్ని గ్రామంలో ఊరేగించారు. ప్రత్యేక పూజల అనంతరం గోపురంపై కలశాన్ని ప్రతిష్టించారు. కాగా ప్రతిష్టాపన కార్యక్రమం షష్టిరోజున నిర్వహించడంతో నాగుపాము ఆలయంలోకి రావడంతో పెద్ద ఎత్తున భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

గడ్డివామి దగ్ధం

మడకశిరరూరల్: ఎగువ అచ్చంపల్లి గ్రామంలో రైతు తిప్పన్నకు చెందిన గడ్డి వామికి గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో వామి పూర్తి కాలిపోయిందని రైతు శుక్రవారం తెలిపారు. ఘటనపై రైతు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ముగిసిన కలశ ప్రతిష్టాపన మహోత్సవాలు

హిందూపురం టౌన్: స్థానిక శ్రీకంఠపురంలోని పులిమతి రోడ్డులో గంగమ్మ దేవాలయంలో గోపుర నిర్మాణం, కలశ ప్రతిష్టాపన మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆదినారాయణప్ప, న్యాతప్ప, అంజి, రిటైర్డ్ ఎంఆర్ఓ నరసింహులు, చలపతి, అశ్వర్థ, తిమ్మరాజు, వెంకటేష్, అప్పి, గంగప్ప, ఆలయ పూజారి రవికుమార్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో సత్తా

లేపాక్షి: గోరంట్ల మండలం కొరెవాండ్లపల్లిలోని బెస్ట్ యూనివర్సిటీలో ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకూ అంతరాష్ట్ర ఖోఖో పోటీలు జరిగాయి. స్థానిక లేపాక్షి ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి, ప్రథమ స్థానం దక్కించుకున్నారని ప్రధానోపాధ్యాయుడు వివి.గిరి తెలిపారు. గురువారం గణతంత్ర వేడుకల్లో భాగంగా ప్రపంచ అథ్లెటిక్ అంజుబాబిజార్జ్ చేతులమీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

రొద్దం: స్థానిక వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను హౌసింసిగ్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. తురకలాపట్నం, ఆర్. లోచెర్లలో ఇళ్ల నిర్మాణం పనులకు పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఖాజామైనుద్దీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రంగస్వామినాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోని, కలిపి సింగిల్ విండో చైర్మన్ కేపీ శ్రీనివాసులు, ఎంపీటీసీ మాధవి శ్రీనివాస్, సర్పంచ్ గంగాధర్ పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులు, ఇతర రోగులకు శుక్రవారం అన్నదానం నిర్వహించారు.

దోమల నివారణకు చర్యలు



ఆయిల్‌బాల్స్ వేస్తున్న అధికారులు

మడకశిర: పట్టణంలోని 4, 7, 15వ వార్డుల పరిధిలో శుక్రవారం దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ ప్రభాకరరావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డేలో భాగంగా దోమలను లార్వా దశలోనే నిర్మూలించడానికి వీలుగా మురుగునీటిలో ఆయిల్‌బాల్స్ వేశారు. దోమల నివారణపై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు .అనంతరం మున్సిపల్ కార్యాయలంలో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత, దోమల నిర్మూలన, సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై చర్చించారు. అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి మంజుల, స్టాఫ్ నర్సులు శశికళ, చైత్ర, శానిటేషన్ కార్యదర్శులు అక్కులప్ప, మేరీకుమారి, డీఈఓ షౌకత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు



మహిళకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర నారాయణ



బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురం టౌన్: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్



ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈమె పేరు సరోజమ్మ. ఈమెది రొద్దం మండల పరిధిలోని పందిపర్తి గ్రామం. ఈమె కుటుంబం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి మొత్తం రూ.6,06,037 లబ్ధి పొందింది. ఈబీసీ నేస్తం రూ.15,000, వైఎస్సార్‌సీపీ పింఛను కానుక రూ.1,07,000, రైతు భరోసా రూ.24,500, వైఎస్సార్ ఆసరా రూ.7,462, వైఎస్సార్ సున్నా (డ్వాక్రా) వడ్డీ రూ.1,278, ఇంటి స్థలం రూ.4 లక్షలా 50 వేలు లబ్ధి చేకూరింది. ప్రభుత్వ మేలు మరువలేమని ఈమె చెప్తోంది.



ఈ ఫొటోలో ఉన్న వృద్ధురాలి పేరు లక్ష్మీనరసమ్మ, గుడ్డగుర్కిలో నివాసం ఉంటుంది. ఈమెకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హాయంలో వివిధ సంక్షేమ పథకాల రూపంలో రూ.6,31,323 లబ్ధి చేకూరింది. వైఎస్సార్ సున్న వడ్డీ (డ్వాక్రా) ద్వారా రూ.3,714, వైఎస్సార్ పింఛన్ కానుక రూ.82 వేలు, వైఎస్సార్ వడ్డీ (రైతు) రూ.594, వైఎస్సార్ రైతు భరోసా రూ.40,500, వైఎస్సార్ పంటల బీమా రూ.1,235, వైఎస్సార్ ఆసరా కింద రూ.3,280, వైఎస్సార్ బీమా కింద రూ.5 లక్షలు లబ్ధి పొందింది. జీవితాంతం జగన్ మోహన్‌రెడ్డిని మరువను.

సోమందేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పందిపర్తిలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందించడానికి జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే గాని అందేవికావని తమ ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా పథకాలు అందిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో కూడా అక్కడి ప్రభుత్వాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టడానికి యాత్రల పేరిట టీడీపీ, జనసేన ఉనికి కోసం పోటీ పడుతున్నారని చెప్పారు. ప్రజలు గమనించి రాబోవు రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, సర్పంచ్ ఎర్రమ్మ, జెడ్పీటీసీ అశోక్, ఎస్సీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గజేంద్ర, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనరసప్ప, కంబాలప్ప, స్థానిక నాయకులు రవీంద్రారెడ్డి, సోమనాథ్, అశ్వర్థనారాయణ, చాంద్ బాషా, ఆదినారాయణ, రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

రొళ్ల: పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం గుడ్డగుర్కిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, సర్పంచ్ హరిక్రిష్ణ, ఎంపీటీసీ లింగరాజు తదితరులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారురు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో కూడా చేపట్టలేని సంక్షేమ పథకాలను వలంటీర్లతో నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసగించడంతో పాటు మహిళలను అప్పుల పాలు చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ ఆదుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలు యథావిధిగా కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ ఎన్ని యాత్రలు చేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. తర్వాత గుడ్డగుర్కిలోని ఆర్‌బీకేను సందర్శించి రికార్డులు పరిశీలించారు. రైతులకు అందిస్తున్న సేవల పై ఆరా తీశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరామప్ప, గోవిందరాజు, లక్కప్ప, గుండన్న, నరసింహామూర్తి, బండెప్ప, ఈరన్న, వైఎస్ సర్పంచ్ గౌడయ్య, రంగస్వామి, రంగధామ, నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు, ఎంపీడీఓ రామారావు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి..

హిందూపురం టౌన్: అందరి సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. ప్రజల కోసం అహర్నిశలూ కష్టపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ప్రజలను కోరారు. పట్టణంలోని మోడల్ కాలనీలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ఇంటింటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర చరిత్రలోనే ఇన్ని సంక్షేమ పథకాలను ఏక కాలంలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

బాలకృష్ణ.. ఒక్క సారైన వార్డుల్లో పర్యటించారా?

బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న ఏడున్నరేళ్లల్లో ఒక్క సారైనా పట్టణంలోని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారా అని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ప్రశ్నించారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ.. ఇంకా ఏవైనా సమస్యలు న్నాయా అని తెలుసుకుని పరిష్కరించడానికి.. తాము ఇంటింటికీ వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేక టీడీపీ నాయకులు శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. బాలకృష్ణకు కనీసం ఎవరో రాసిచ్చిన స్రిప్ట్‌ను కూడా సరిగా చదవడం రాలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రహమత్ బీ, మారుతీరెడ్డి, మల్లికార్జున, అయూబ్, కోఆప్షన్ మెంబర్ రహమత్, వైఎస్సార్‌సీపీ నాయకులు చాంద్‌బాషా, బాబు, లతీఫ్‌సేట్, పురుషోత్తంరెడ్డి, సమీవుల్లా, సోమశేఖర్‌రెడ్డి, ఇలియాజ్ పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి చెస్ పోటీలు

హిందూపురం: పట్టణంలోని వాసవీవిన్నర్ స్కూల్‌లో ఈనెల 29వ తేదీన ఉదయం 9.30 గంటలకు శ్రీసత్యసాయి జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కోచ్ అరీవుల్లా ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీతో పాటు 7, 9, 11, 13 వయస్సు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. గెలిచిన వారికి నగదు బహుమతి, మెడల్, సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కల్గిన వారు 9182611281 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రొళ్ల: మండలంలోని దాసప్పపాళ్యం, గిరేనాయకన పాళ్యం గ్రామాల్లో శనివారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు, సర్పంచ్ హరికృష్ణ, ఎంపీటీసీ లింగరాజు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని వారు కోరరు.

ముగిసిన దొడగాటమ్మ కరియమ్మ ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు

అమరాపురం: హలుకూరు గ్రామ పంచాయతీ పరిధిలో దొడగాటమ్మ, కరియమ్మ ఉత్సవాలు ఘనంగా శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయం అమ్మవార్లకు అర్చకులు కాచికుంట, ఉదుగూరు గ్రామస్తుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులు తెచ్చిన వివిధ పూలతో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళ హారతి ఇచ్చారు. నూతనంగా పూజరికి పట్టం కట్టారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. అతిథులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవం









స్వామి రథం లాగుతున్న భక్తులు, సుబ్రహ్మణేశ్వరస్వామి మూలవిరాట్, పుట్టమన్ను అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగప్పలకు పూజలు చేస్తున్న భక్తులు

రొద్దం: మండలంలోని పెద్దమంతూరు పెన్నానది ఒడ్డున వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి జాతరలో భాగంగా శుక్రవారం స్వామి బ్రహ్మరథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చనలు, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి రథానికి లాగు మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతచారి, ఆర్ఐ పాల్గొన్నారు. శనివారం వసంతోత్సవం, సాయంత్రం ఉట్ల జాతర నిర్వహిస్తామని ఆలయక కమిటీ సభ్యులు చెప్పారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

మడకశిరరూరల్: సుబ్రహ్మణ్య కుమార షష్టి సందర్భంగా నీలకంఠాపురంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పురోహితులు సుబ్రహ్మణ్యేశ్వరస్వామని పుట్ట మన్నుతో అలకంరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెళ్లి కాని బ్రాహ్మణులకు దుస్తులు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. బ్రహ్మణులు తిని వేసిన ఎంగిలి ఆకులను సునీత రఘువీర్, భక్తులు ఎత్తి వేసి వాటిని నెత్తిన పెట్టుకొని నీటిలో పారేశారు. స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వైభవంగా పాల పొంగుల షష్టి

పావగడ: స్థానిక నాగలమడక అంత్య సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో పాల పొంగుల షష్టి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏడు పడగల సర్పాకార సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు బదరినాథ్ స్వామికి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించాడు. మహిళలు ఆలయం ఎదుట అశ్వత్థ వృక్షం కింద ఏర్పాటు చేసిన నాగప్ప స్వాములకు పాలు పోసి పాల పొంగుల షష్టి పూజలు నిర్వహించారు. సమీపంలోని ఉత్తర పినాకిని నదిలో భక్తులు స్నానం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఇదిలా వుంటే పట్టణం లోని కణివేనహళ్లి గేటు వద్దనున్న అభయ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో పాల పొంగుల షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. కాగా హిందూపురం నుంచి పేరూరు వరకు సాగే పెన్నా నదీ పరీవాహక ప్రాంతాలు పరిగి, చెరుకూరు, నాగలమడక, పేరూరు పెన్నానదీ తీరాలలో వెలసిన సుబ్రహ్మణ్యం స్వామిఆలయాల్లో ఒకే రోజు షష్టి వేడుకలు నిర్వహించడం విశేషం.

ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణానికి కృషి



డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్

హిందూపురం టౌన్: ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సముదాయ కమిటీ భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రహమత్‌పురంలో జాతీయ ఎలక్ట్రికల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం స్థానిక పశు వైద్యశాలలో నూతన వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు సునీత, మారుతీరెడ్డి, పరమేశ్వరరెడ్డి, పురుషోత్తం రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీరెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ రహమత్, యూనియన్ ప్రెసిడెంట్ జిలాన్ బాషా, లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు లతీఫ్‌సేట్, మన్సూర్ పాల్గొన్నారు.

యువకుడి మృతి



మృతుడు నారాయణ

పావగడ: తిరుమణి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగలమడక గ్రామం ఉత్తర పినాకిని నదిలో మునిగి ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు.. నాగలమడక గ్రామానికి చెందిన నారాయణ(30) తన భార్యతో గొడవపడి తన వెంట ఇద్దరు కుమారులను పిలుచుకొచ్చి వారిని ఒడ్డున ఉంచి నదిలోకి దూకాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు తిరుమణి ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

GENERAL BODY MEETING

It is hereby notified for the information to all the Thogata Veera Kshatriyas of Muddireddy Palli Village, Hindupur Mandal that due to the death of five members of Shree Chowdeshwari Devi Kalyana Mantapam Development Committee, The General Body Meeting is called on 28 JANUARY 2023, at 10 AM, at Sree Chowdeshwari Devi Kalyana Mantapam to elect heirs in their place.

Yours : Members, Sree Chowdeshwari Devi Kalyana Mantapam, Muddireddipalli, Hindupur

భూములు కబ్జా చేశాడని ఫిర్యాదు



వినతిపత్రం అందిస్తున్న గిరిజన రైతులు

పెనుకొండ: తమ భూములు టీడీపీ నాయకుడు రామకృష్ణారెడ్డి తన పేరిట రికార్డుల్లో ఎక్కించుకున్నాడని కొండంపల్లికి చెందిన గిరిజన రైతులు రామకృష్ణనాయక్, రామాంజినాయక్, భీమ్లానాయక్, హనుమేనాయక్, అంజేనాయక్ తదితర గిరిజన రైతులు తహసీల్దార్ స్వర్ణలతకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పెనుకొండ–కొత్తచెరువు ప్రధాన రహదారి పక్కనే ఉన్న సర్వేనంబర్ 112లోని తమ భూములను ఒక్కొక్కరివి 15, 20, 30 సెంట్లు చొప్పున వారి పొడవునా ఉన్న అసైన్డ్‌భూమి మొత్తం 1.62 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులకు ప్రలోభాలు చూపి భూమిని తన పేరున రాయించుకున్నాడని, పలుమార్లు తమ భూమిని తమకు ఇవ్వాలని అడిగినా టీడీపీ నాయకుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఇందుకు సంబంధించి ఖాతా నంబర్ 392 నమోదైందన్నారు. అడంగల్, 1బీ, పాసు పుస్తకం రద్దు చేసి, తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

మట్టి రోడ్డు ఏర్పాటు

హిందూపురం: పట్టణంలోని 14వ వార్డు పోచనపల్లి గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జి కింద నుంచి ఆటోలు, ట్రాక్టర్, అంబులెన్స్‌లు వెళ్లేలా శుక్రవారం ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ఆదేశాలతో వైఎస్సార్‌సీపీ నాయకులు మట్టి రోడ్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బెవనహళ్లి సర్పంచ్ ఆనంద్, పోచనపల్లి నాయకులు ఆనంద్‌రెడ్డి, మల్లేష్, వీర, ప్రణయ్‌రెడ్డి, శంకర్, మధుసూదన్‌రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మధన్‌మోహన్ రెడ్డి, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



సాయి మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సోమందేపల్లి: మండల కేంద్రంలోని గీతానగర్‌కు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గూడూరు రమేష్ కుమారుడు సాయి, గాంధీనగర్‌కు చెందిన తరుణ్ పెనుకొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గురువారం మృతి చెందారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. అనంతరం సాయి మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, వైస్ సర్పంచ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

హిందూపురం: మున్సిపల్ పరిధిలోని రైల్వే రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నంది సర్కిల్ వద్ద రైల్వే ఫీడర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాలు ప్రారంభించారు. 15 ఫైనాన్స్ నిధులు రూ.85 లక్షలతో కాలువల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే రైల్వే రోడ్డు విస్తరణకు సంబంధించి 85 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. 45 మంది మాత్రమే ఇంకా భవనాలు తొలగించుకోవాల్సి ఉందన్నారు. ఇందులో 22 మందికి నష్టపరిహారం అందించామన్నారు. కార్యక్రమంలో డీఈ నీరజ, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగమాలమ్మ దేవికి ప్రత్యేక పూజలు

అమరాపురం: హేమావతి గ్రామంలో దళితుల ఆరాధ్యా దేవత గంగమాలమ్మ దేవి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, నాయకులు నరసింహరాజు, మంజునాథ, నరసింహప్ప, బీడీ.తిమ్మరాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



వర్ష



మానస



శ్రీలత



అరవింద్

లేపాక్షి: మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు పీడీ రామాంజినేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వర్ష, 9వ తరగతి చదువుతున్న మానస, శ్రీలత, అరవింద్ ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకూ కడప జిల్లా ఎర్రగుంటలో జరిగే రాష్ట్రస్థాయి అండర్–17 ఫుట్‌బాల్ పోటీల్లో అనంతపురం జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రెడ్డి అభినందించారు.

మున్సిపల్ ముఖ్యాధికారిని సస్పెండ్ చేయండి

పావగడ: రిపబ్లిక్ డే రోజున స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డా బీఆర్ అంబేడ్కర్ చిత్రపటం పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన ముఖ్యాధికారి జగరెడ్డిపై చట్టపర చర్యలు చేపట్టి తక్షణమే అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆమ్ ఆద్మీ నాయకులు శుక్రవారం తాలూకా కార్యాలయం ఆవరణలో ఆందోళన నిర్వహించారు.



